క్లుప్తంగా

నిర్మాణాలు కోల్పోతున్నాం..

టేకులపల్లి: వలిగొండ నుంచి వయా తొర్రూరు, మహబూబాబాద్‌ నుంచి ఇల్లెందు మీదుగా కొత్తగూడెం వరకు నిర్మించనున్న జాతీయ రహదారిలో భాగంగా టేకులపల్లి సెంటర్‌లో టి.జంక్షన్‌ కారణంగా తమ నిర్మాణాలు కోల్పోతున్నామని బాధితులు వాపోయారు. ఈ మేరకు శనివారం బాధితులు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హైవే అధికారులు పెట్టిన కొలతలు కాకుండా డివైడర్‌కు రెండు వైపులా 50 అడుగులోనే హైవే నిర్మిస్తే ఎవ్వరికీ నష్టం జరగదని తెలిపారు. హైవే బాధితుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. కృష్ణార్జున్‌రావు, గుడిపూడి వీరయ్య, గుడిపూడి ఉదయ్‌, అంబాల యాదగిరి, రాజేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, అప్పారావు, భాను, చారి, మధురెడ్డి, పోశాలు, రెడ్యానాయక్‌, సంజయ్‌, మంగీలాల్‌, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సన్మానం

పాల్వంచ: ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని పాల్వంచలోని ఓ ఆత్మీయ ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొనగా ఆమెను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో చలవాది ప్రకాశ్‌, రాము, శ్రీనివాస్‌, సురేశ్‌, వీరబాబు, వెంకటేశ్వర్లు, సాయిబాబు పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్‌: ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందినిని అభ్యుదయ కళాసేవా సమితి అధ్యక్షుడు మద్దెల శివకుమార్‌ శాలువతో సన్మానించారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

సుజాతనగర్‌: మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణంతో ఆటో డ్రైవర్లకు ఉపాధి లేకుండా పోయిందని, వారి సమస్యలను పరిష్కరించాని కోరతూ ఆటో వర్కర్స్‌ యూనియన్‌ ఏఐటీయూసీ మండల సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆటోకు చెల్లించాల్సిన ఇన్సూరెన్స్‌ ప్రభుత్వం చెల్లించాలని, లైసెన్స్‌ ఉన్న ప్రతీ డ్రైవర్‌కి నెలకు రూ.4,000 పెన్షన్‌ సదుపాయం కల్పించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలతో నూతన ఆటోలు మంజూరు చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా, ఆటో వర్కర్స్‌ యూనియన్‌ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య, నాయకులు భూక్య దస్రు, కొమారి హనుమంతరావు, వేల్పుల భాస్కర్‌, తాళ్లూరి పాపారావు, ధర్మారావు, నాయకులు దొడ్డ వెంకన్న, ముక్కెర మురళి, కొమారి కృష్ణ, హరినాథం, ప్రసాద్‌, గడ్డం రాజేందర్‌ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజ

ఇల్లెందురూరల్‌: మండలంలోని మస్సివాగు గ్రామంలో శనివారం అయ్యప్పస్వామి పడి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే బానోత్‌ హరిప్రియ వేర్వేరుగా పాల్గొని పూజలు నిర్వహించారు. పీఏసీఎస్‌ డైరెక్టర్‌ కిన్నెర నర్సయ్య, ముత్తారపుకట్ట సర్పంచ్‌ మంకిడి కృష్ణ, ఎంపీటీసీ సుమలత, స్థానికులు, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

వైకుంఠ వైభవం..

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు

- కిటకిటలాడిన ఆలయాలు
- ఉత్తరద్వార దర్శనం చేసుకున్న భక్తులు

ముక్కోటి ఏకాదశి వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజామునుంచే భక్తులు ఆలయాలకు తరలివెళ్లారు. వైష్ణవాలయాల్లో స్వామివారిని ఉత్తరద్వారంలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో రావడంతో ఆలయాలు కిటకిటలాడాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయాల కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్‌



సుజాతనగర్‌లో..



ఇల్లెందురూరల్‌: పూజలు నిర్వహిస్తున్న భక్తులు



జూలూరుపాడులో..



పాల్వంచ: పాత పాల్వంచ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు



టేకులపల్లి: టేకులపల్లి రామాలయంలో ఉత్తర ద్వారంలో పూజలు

జనం పక్షాన గళం విప్పుతా..

- ఎమ్మెల్యే కూనంనేని

సింగరేణి(కొత్తగూడెం): చట్టసభలో నియోజక వర్గ జనం పక్షాన గళం విప్పుతానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని అంబేడ్కర్‌భవన్‌లో క్రిస్మస్‌ కానుకలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్‌ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతోపాటు, ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలు, పథకాలు ప్రతీ గడపకు చేరేవిధంగా కృషి చేస్తానన్నారు. సర్వమతాల సంక్షేమమే లక్ష్యంతో కాంగ్రెస్‌ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్‌ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్‌చైర్‌ పర్సన్‌ కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీ బాదవత్‌ శాంతి, ఆర్డీఓ శిరిష, ఎమ్మార్వో పుల్లయ్య, మైనార్టీ ఈడీ సంజీవరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాష, కౌన్సిలర్లు జమలయ్య, భూక్యాశ్రీనివాస్‌, ప్రసాద్‌, ధర్మారాజు, నాయకులు వాసిరెడ్డి మురళి, కూసపాటి శ్రీను, మందాహనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ: పేద క్రైస్తవులకు ఇంటి స్థలాలతో పాటు, బరెల్‌ గ్రౌండ్‌ (సమాధుల స్థలం) కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మండలంలోని అంబేడ్కర్‌ నగర్‌లోని మెర్సీ సువార్త మందిరంలో పాల్వంచ పట్టణ, మండల క్రైస్తవులకు క్రిస్మస్‌ బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసీల్దార్‌ నాగరాజు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు జాన్‌ విల్సన్‌, ప్రేమ్‌దాస్‌, రవి, యేసుదాస్‌, భూషణం, అనిల్‌కుమార్‌, ధనసరి మోషే, కాంతారావు, సామ్యేల్‌ ధయానిధి, నాగేశ్వరరావు, కెవి.రత్నం, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, పూర్ణ, రాహుల్‌, డీసీఎంఎస్‌ వైస్‌ చైర్మెన్‌ కొత్వాల శ్రీనివాసరావు, యర్రంశెట్టి ముత్తయ్య పాల్గొన్నారు.

సుజాతనగర్‌: మండలకేంద్రంలోని కల్వరీ సీయోను ప్రార్థనా మందిరంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్రిస్మస్‌ కానుకలు పంపిణీ చేశారు. సొసైటీ చైర్మెన్‌ మండె వీరహనుమంతరావు, తహసీల్దార్‌ జి.సురేష్‌, కాంగ్రెస్‌ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్‌, నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా దస్రు, కొమారి హనుమంతరావు, కొమారి కృష్ణ, ధర్మారావు, పాపారావు, పాస్టర్లు ఎస్‌వీఆర్‌ పాల్‌, సీహెచ్‌ పాల్‌, మార్క్‌ రాజు, దయాకర్‌, యోహాను, డేవిడ్‌ రాజు తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి(కొత్తగూడెం): కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని, నాయకులు

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన

- ఇల్లెందు ఎమ్మెల్యే కనకయ్య



కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

ఇల్లెందు: అంగరంగ వైభవంగా సాగే క్రిస్మస్‌ పండుగతో క్రైస్తవులలో భక్తిభావం పరిఢవిల్లాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. శనివారం జేకే సీఈఆర్‌ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రిస్టమస్‌ వేడుకుల కేక్‌ కట్‌ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం క్రిస్మస్‌ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. పథకాల అమలులో కుల, మత జాతి బేధాలు లేకుండా అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలతో తెలంగాణ ప్రజల జీవనం మెరుగుపడుతుందన్నారు. క్రిస్మస్‌ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలన్నారు. తహసీల్దార్‌ రవికుమార్‌ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు పత్తి స్వప్న, వారా రవి, అంకెపాక నవీన్‌, ఎంపీటీసీలు సురేందర్‌, మండల రాము, కృష్ణప్రసాద్‌, సర్పంచ్‌లు పాయం స్వాతీ, పాయం లలిత, తాటి చుక్కమ్మ, కాంగ్రెస్‌ పట్టణ మండల అధ్యక్షులు డానియేల్‌, సైదులు, పాస్టర్లు సకినాల డేవిడ్‌రాజు, కల్తీ యోహాన్‌, జాన్‌, జాన్సన్‌, దైవ, సుధాకర్‌, జాఫర్‌, ముక్తి కృష్ణ, తాటి భిక్షం, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, సీహెచ్‌ శ్రీనివాస్‌, గుగులోత్‌ రాంచందర్‌ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి డే వేడుకలు..

ఇల్లెందు: ఇల్లెందు ఏరియా సింగరేణి ఆవిర్భావ వేడుకలను జీఎం జాన్‌ ఆనంద్‌ ప్రారంభించారు. శనివారం జీఎం కార్యాలయంలో వివిధ డిపార్ట్‌మెంట్‌ అధికారులతో కలిసి జెండా అవగతం చేశారు. అనంతరం సింగరేణి డే వేడుకల ఆవశ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి పుట్టినిల్లు అయిన ఇల్లెందులో బొగ్గు నిలవలు కనుగొన్న డాక్టర్‌ విలియం కింగ్‌ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పూసపల్లిలో జెండా ఎగురవేసిన జీఎం...

రొంపేడు–1 ఇంక్లైన్‌ వద్ద సింగరేణి ఆవిర్భావ దినోత్సవ స్థూపం వద్ద జెండా ఎగురవేశారు. ఎస్‌ఓటూ జీఎం మల్లారపు మల్లయ్య, డీజీఎం పర్సనల్‌ జీవీ మోహన్‌రావు, అధికారులు గిరిధర్‌రావు, బొళ్లం వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, సాయి స్వరూప్‌, సెక్యూర్టీ అధికారి అంజిరెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని జేకే సింగరేణి హైస్కూల్‌ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సింగరేణి డే వేడుకలను జీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



వేడుకలలో జీఎం, అధికారులు



నృత్యం చేస్తున్న బాలికలు

సెమీ క్రిస్మస్‌..

పలు ప్రభుత్వ, ప్రైవేట్‌ పాఠశాలల్లో శనివారం సెమీ క్రిస్మస్‌ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ కట్‌ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్‌



పాల్వంచ: డీఏవీ పాఠశాలలో కేక్‌ కటింగ్‌..



కొత్తగూడెంరూరల్‌: త్రివేణి పాఠశాలలో..



ఇల్లెందురూరల్‌: సుంకరగూడెంలో..



సుజాతనగర్‌: శ్రీవాణి నికేతన్‌లో..

క్రిస్మస్‌కు ముస్తాబైన చర్చిలు

- నేటి అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు
- సందడిగా మార్కెట్లు..

సుజాతనగర్‌/ ఇల్లెందురూరల్‌: క్రిస్మస్‌ పర్వదినం సందర్భంగా చర్చిలను రంగులీనుతున్న విద్యుద్దీపాలతో అలంకరించారు. బాల యేసు రాకను సూచిస్తూ ఏర్పాటు చేసిన స్టార్లు, క్రిస్మస్‌ ట్రీల అలంకరణతో వీధులన్నీ సరికొత్త శోభను సంతరించుకున్నాయి. ఆయా చర్చిల్లో ప్రభువు జనన వృత్తాంతాన్ని తెలిపే ఘట్టాన్ని ఆవిష్కరిస్తారు. సమస్త మానవాళికి శాంతిని, ప్రేమను ప్రబోధించిన ఆ మహనీయుని పుట్టినరోజును నిండైన భక్తితో నిర్వహించేందుకు. ఆ కరుణామయుని పూజించేందుకు అమృతతుల్యమైన యేసు చెప్పిన సూక్తులను గుర్తు చేసుకునేందుకు క్రైస్తవులు సిద్ధమయ్యారు.

వేడుకలకు సన్నద్ధం..

ఆదివారం అర్ధరాత్రి నుంచే చర్చిల్లో ప్రార్థనలు మొదలుకానుండగా, సోమవారం నిర్వహించే క్రిస్మస్‌ వేడుకకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేయడంలో వారం రోజుల ముందునుంచే బిజీబిజీగా గడిపారు. మార్కెట్లో వివిధరకాల క్రిస్మస్‌ ట్రీలు, కేకులు, రకరకాల బొమ్మలు, పూలు, గంటలు, శాంతాక్లాజ్‌ బొమ్మలు, బ్యాటరీతో వెలిగే వివిధ రకాల విద్యుద్దీపాలు, బైబిల్‌, గృహ అలంకరణ వస్తువులు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

ప్రత్యేక ప్రార్థనలు..

క్రిస్మస్‌ పండుగకు ముందుగా సెమీ క్రిస్మస్‌ వేడుకలు ముందుగా జరుపుకుంటారు. ఈ వేడుకలు డిసెంబర్‌ మొదటి వారం నుంచే వేడుకగా నిర్వహిస్తున్నారు. మిత్రులు, శ్రేయోభిలాషులను కలుస్తూ మిఠాయిలు, కేకులు, బహుమతులు పంచుతున్నారు.

విద్యుత్‌ కాంతుల నడుమ..

పాల్వంచ: పట్టణంలోని పలు చర్చిలు క్రిస్మస్‌ పండుగ పురస్కరించుకుని నిర్వహించే ప్రార్థనలకు ముస్తాబయ్యాయి. చర్చిలకు విద్యుత్‌ కాంతులతో అలంకరించారు. అధిక సంఖ్యలో హాజరయ్యే భక్తుల కోసం సకల ఏర్పాట్లు సిద్ధం చేశారు. చర్చిలు నిండుకునే అవకాశం ఉండటంతో బయట ప్రొజెక్టర్లను ఏర్పాటు చేశారు. బీసీఎం రోడ్డులోని ప్రముఖ ఆర్‌సీఎం చర్చి, కేటీపీఎస్‌ కాలనీలో సీఎస్‌ఐ, మార్కెట్‌ ఏరియాలో బెరాక, కాంట్రాక్టర్స్‌ కాలనీలో ఎల్‌జీఎం చర్చి, పాత పాల్వంచలోని పరిశుద్ధ మేరీ దేవాలయం, నవభారత్‌ సీఎస్‌ఐ చర్చిల్లో అధికం సంఖ్యలో ప్రార్థనలు నిర్వహించనున్నారు.



పాల్వంచ: కేటీపీఎస్‌ కాలనీలోని సీఎస్‌ఐ చర్చి



ఇల్లెందురూరల్‌: సుంకరగూడెం చర్చి..



సుజాతనగర్‌: సింగభూపాలెంలోని ఆర్సీఎం చర్చి

మార్కెట్‌లో సందడి..



రామవరం సెంటర్‌లో అమ్మకాల కోసం ఉంచిన స్టార్లు, క్రిస్మస్‌ ట్రీలు..

కొత్తగూడెంటౌన్‌: క్రిస్మస్‌ పండుగ కావడంతో క్రైస్తవ సోదరులు పండుగను ఘనంగా జరుపుకునేందుకు సన్నద్ధమయ్యారు. పండుగ కావడంతో కొత్తగూడెంలోని సూపర్‌బజార్‌, గణేష్‌టెంపుల్‌, రామవరం, విద్యానగర్‌, రామవరం, రుద్రంపూర్‌, గౌతంపూర్‌ మార్కెట్లు అమ్మకాలు కొనుగోలుదారులతో సందడి సందడిగా మారాయి. శాంటాక్లాత్‌, స్టార్‌లు, ట్రీ, పశువుల పాక సెట్టింగ్‌, కేక్‌ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

జోరుగా బహుమతుల అమ్మకాలు



కిస్టమస్‌ పండుగ కావడంతో క్రైస్తవులు పండగకు అవసరమైన శాంటాక్లాత్‌, క్రిస్‌మస్‌ ట్రీస్‌, నక్షత్రాలు, పశువుల పాక సెట్టింగ్‌లు, గ్రీటింగ్స్‌, లైటింగ్‌ బల్బులు వంటి వాటితో పాటు బొమ్మల అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి..

– ఏ.రంజిత్‌, వ్యాపారి, కొత్తగూడెం

గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలి

టేకులపల్లి: సింగరేణి మనుగడ కోసం ఈనెల 27న జరిగే సింగరేణి ఎన్నికల్లో కార్మికులు ఐఎన్‌టీయూసీని గెలిపించాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం యూనియన్‌ ఆధ్వర్యంలో కోయగూడెం ఓపెన్‌కాస్టులో ఏర్పాటు చేసిన గేట్‌ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్‌ పలువురు ఐఎన్‌టీయూసీలో చేరగా వారికి యూనియన్‌ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పూనెం సురేందర్‌, ఇస్లావత్‌ రెడ్యానాయక్‌, బోడ మంగీలాల్‌, గడ్డం మధురెడ్డి, పోశాలు, సంజయ్‌, హరి, సర్దార్‌, రామారావు, అశోక్‌కుమార్‌, నాగేశ్వర్‌రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): ఆగమైన సింగరేణి పరిరక్షణకోసం, కార్మికుల హక్కులకోసం ఐఎన్‌టీయూసీ గడియారం గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆ సంఘం కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఆల్బర్ట్‌లు కార్మికులను కోరారు. కొత్తగూడెం ఏరియా పరిధిలోని జేవీఆర్‌ఓసీ పిట్‌ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సెంట్రల్‌ వర్క్‌షాపు, సింగరేణి మెయిన్‌ ఆస్పత్రి ఉద్యోగులు ఐఎన్‌టీయూసీలో చేరారు, వీరికి యూనియన్‌ కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్‌ వైస్‌ ప్రసిడెంట్‌ అభిషేక్‌, ఎన్నికల కమిటీ కన్వీనర్‌ విల్సన్‌, సుబ్రహ్మణ్యం, మంతెన బాలకృష్ణ, రాజేశ్వరరావు, రామారావు, అల్లి రాఘవులు, శ్రీను, ప్రకాశ్‌, చంద్రశేఖర్‌, కార్మికులు పాల్గొన్నారు.

కొత్తగూడెంఅర్బన్‌: సింగరేణిలో ఎగిరేది గులాబీ జెండానేనని, కార్మికులంతా టీబీజీకేఎస్‌ తోనే ఉన్నారని కొత్తగూడెం మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌ కాపు సీతాలక్ష్మీ అన్నారు. శనివారం కొత్తగూడెంలోని బీఆర్‌ఎస్‌ పార్టీ కార్యాలయంలో కౌన్సిలర్లు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కొంతమంది నాయకులు పదవుల కోసం తల్లి లాంటి పార్టీని కాలదన్నారని, టీబీజీకేఎస్‌పై తప్పుడు ప్రచారాలు చేసి పదవుల కోసం యూనియన్‌ మారారన్నారు. కార్మికులంతా టీబీజీకేఎస్‌ తోనే ఉన్నారని, టీబీజీకేఎస్‌ గెలుపునకు సమిష్టిగా పని చేద్దామన్నారు. టీబీజీకేఎస్‌ ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, కార్మికుల పక్షాన నిలబడే ఏకైక సంఘం టీబీజీకేఎస్‌ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహ్మద్‌ యూసఫ్‌, బండారి రుక్మాంగధర్‌, వేముల ప్రసాద్‌, కోలాపురి ధర్మరాజు, బండి నరసింహారావు, సత్యనారాయణ చారి, పల్లపు లక్ష్మణ్‌, నాయకులు మోరే రమేష్‌, విజయ్‌, శివ, శ్రీరాములు, పూర్ణ, సుందర్‌ రాజు, యూసుఫ్‌, సుధాకర్‌, శివ, ఖాజాబక్షి, పాల్గొన్నారు.



టేకులపల్లి: ఐఎన్‌టీయూసీలో చేరిన వారితో ఎమ్మెల్యే కోరం కనకయ్య

కొత్తగూడెంరూరల్‌: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కాంగ్రెస్‌ నాయకులు అన్నారు. శనివారం చుంచుపల్లి మండలంలోని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్‌ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కార్మికుల సమస్యలు పరిష్కరించటంలో బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ సమావేశంలో తూముచౌదరి, ఆళ్ల మురళీ, డాక్టర్‌ శంకర్‌, రజాక్‌, సోమిరెడ్డి, ప్రభాకర్‌, నాగేంద్రత్రివేది, సత్యనారాయణ రెడ్డి, చీకటి కార్తీక్‌, వనమా రాము, వెంకటేష్‌, డాక్టర్‌ శంకర్‌ నాయక్‌, జనరల్‌ సెక్రటరీ త్యాగరాజన్‌, ఏరియా వైస్‌ అధ్యక్షుడు అల్బర్ట్‌, ప్లావేట్ల నాగిరెడ్డి, విజేందర్‌, జెబి మోహన్‌, సత్యనారాయణ, మధు, ఎస్టీ గౌను, హీరాలాల్‌, సామంతుల శంకర్‌, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కొత్తగూడెంరూరల్‌: మాట్లాడుతున్న నాయకులు



సింగరేణి(కొత్తగూడెం): యూనియన్‌లోకి ఆహ్వానిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు



కొత్తగూడెంఅర్బన్‌: సమావేశంలో నినాదాలు చేస్తున్న నాయకులు

యేసు జనన పునరుజ్జీవం..



యేసుక్రీస్తు జననం సమస్త మానవాళికి మహోపకారం. ప్రజలను రక్షించేందుకు క్రీస్తు దేవుని కుమారుడిగా జన్మించి ఈ లోకంలోకి వచ్చాడు. యేసు క్రీస్తు జననాన్ని తలచుకుంటూ క్రిస్మస్‌ మహోత్సవాన్ని జరుపుకోవడం దేవుని దయ.

– ఎస్వీఆర్‌.పాల్‌, సుజాతనగర్‌ మండల క్రైస్తవ ఫెలోషిప్‌ అధ్యక్షుడు

దయామయుడు యేసు



యేసుక్రీస్తు దయామయుడు. పాపపరిహార్థం కల్వరి సిలువలో బలిగా తన రక్తాన్ని చిందించారు. క్రిస్మస్‌ రోజున చెట్లను అలంకరించినట్లే ప్రజలు తమ హృదయాలను మంచితనం, కరుణ, ప్రేమలతో అలంకరించుకోవాలి అనేది దేవుని సంకల్పం. అదే నిజమైన క్రిస్మస్‌గా నిలుస్తుంది.

– సీహెచ్‌ పాల్‌, పాస్టర్‌, సుజాతనగర్‌

సత్యమార్గం ఉత్తమం



యేసుకు ఇష్టమైనది సత్యమార్గం. దానిని అనుసరించమని సూచించారు. అనుసరిస్తేనే క్రిస్మస్‌ అంతరార్థాన్ని నెరవేర్చినట్లవుతుంది. జీవితంలో ఎన్ని కష్టాలెదురైనా జడవకుండా, సత్యమార్గాన్ని విడవకుండా ఉన్న వారికి దేవుని కృప ఎల్లప్పుడూ ఉంటుంది.

– డేవిడ్‌రాజ్‌, పాస్టొరేట్‌ చైర్మన్‌, ఇల్లెందు మండలం